# వ్యక్తిగత మరియు కుటుంబ సమస్యలలో పిల్లలకు ఆత్మీయ సలహాలనివ్వండి.

**ప్రార్థన :** ప్రియమైన దేవా, పిల్లలు తమ కుటుంబస్థులను యోసేపువలె చూడగలగడానికి సహాయం చేయండి.

ప్రస్తుత అవసరాలకు తగిన కార్యక్రమాలను క్రింది వాటి నుండి ఎన్నుకొండి.

ఒంటెల బిడారు యొక్క పటాన్ని పిల్లలు చిత్రించాలి. యోసేపును ఐగుప్తుకు తీసుకొని వెళ్ళిన ఐగుప్తీయులు ఆ విధంగానే ప్రయాణించారు.



ఒక పెద్ద బిడ్డ లేదా టీచర్ యోసేపు మరియు అతని సోదరుల కథలోని ముఖ్యాంశాలను క్లుప్తంగా వివరించాలి. వారి సంతానమే ఇశ్రాయేలీయులలో 12 గోత్రాలుగా అభివృద్ధి చెందారు **(ఆదికాండం 37, 39-46 అధ్యాయాలు)**

- యోసేపు తండ్రియైన ఇశ్రాయేలు (యాకోబు) అతనికి ఒక అందమైన నిలువుటంగీ ఇచ్చినందుకు అతని అన్నలు అతన్ని ద్వేషించారు (ఈ యోసేపు మరియ భర్తయైన యోసేపు కాదు)
- తన అన్నలు తనకు నమస్కరించినట్టు యోసేపు కలగన్నాడు గనుక వారతన్ని అసహ్యించుకొన్నారు.
- వారు యోసేపును చంపడానికి ప్రణాళికను సిద్ధపర్చుకొన్నారు గాని చివరికి దూరదేశస్థులకు బానిసగా అమ్మేశారు.
- ఐగుప్తురాజు క్రింద ముఖ్యాధికారియైన పోతీఫరు యోసేపును కొన్నాడు. యోసేపు అతని దగ్గర నమ్మకంగా పనిచేశాడు.
- ఎన్నో అన్యాయాలు, ఎన్నో సమస్యలు ఎదుర్కొన్న తర్వాత యోసేపు హెచ్చించబడి రాజైన ఫరో కుడిచేతి వైపున కూర్చుండే స్థాయికి ఎదిగాడు.
- కరువు వచ్చినప్పుడు అతని అన్నలు అతని దగ్గర ధాన్యం కొనడానికి వచ్చారు కాని అతన్ని గుర్తుపట్టలేదు.
- అతడు వారి డబ్బు వారికి తిరిగి ఇచ్చేసి చిన్న తమ్ముడైన బెన్యామీనును తీసుకొని రమ్మన్నాడు.

**ఆదికాండం 44 మరియు 45:1-15** నుండి కథలోని చివరి భాగం చెప్పండి లేదా నాటికగా ప్రదర్శించండి. యోసేపు అన్నలు తమ చిన్న తమ్ముడైన బెన్యామీనుతో ఐగుప్తుకు వచ్చినప్పుడు యోసేపు ఏం చేశాడో దానిలో ఉంది.

కథ చెప్పిన తర్వాత ఈ **ప్రశ్నలడగండి.**

బెన్యామీను ధాన్యపు బస్తాలో ఏం పెట్టమని యోసేపు తన సేవకునికి చెప్పాడు? (ఆదికాండం 44:2 చూడండి)

ఎవరైనా వెండిగిన్నెను దొంగిలిస్తే వారికి నిర్దేశించబడిన శిక్ష ఏమిటి? (ఆదికాండం 44:10 చూడండి)

యోసేపును చేసినట్టుగా అతని అన్నలు బెన్యామీనును ఒంటరివాన్ని చేసి వెళ్ళారా? (ఆదికాండం 44:33)

తాము చేసిన దానిని బట్టి ఆ సోదరులు బాధపడ్డారా? (అవును, ఆదికాండం 44:34)

యోసేపు తన అన్నలతో మాట్లాడినప్పుడు అతనిలో కనబడిన భావాలేవి? (ఆదికాండం 45:2)

యోసేపు తన అన్నలను క్షమించాడా? (ఆదికాండం 45:15-16)

యోసేపు మరియు అతని అన్నల కథలోని ముఖ్యమైన భాగాలను నాటికగా ప్రదర్శించండి. ఆరాధనను నడిపించే ముఖ్యనాయకునితో కలిసి పిల్లలు నాటికను ప్రదర్శించడానికి ఏర్పాట్లు చేయండి.

పెద్ద పిల్లలు క్రింది పాత్రలు ధరించాలి, **కథకుడు, యూదా, సేవకుడు, యోసేపు** గోనె కలిగి యుండాలి..

చిన్నపిల్లలు క్రింది పాత్రలు ధరించాలి, **బెన్యామీను మిగిలిన సోదరుల** పాత్రలు ధరించాలి. సోదరులు ధాన్యము కొరకైన గోనెలు కలిగి యుండాలి.

**కథకుడు :** ఆదికాండం 44:1-13 నుండి కథలోని మొదటి భాగం చెప్పి "యోసేపు తన సేవకునితో ఏమంటునానడో వినండి" అనాలి.

**యోసేపు :** ఇదిగో నా వెండి గిన్నెను అందరికన్నా చిన్నవాని ధాన్యము సంచీలో దాచి పెట్టు.

**సేవకుడు :** వెండి గిన్నెను బెన్యామీను సంచీలోని ధాన్యంలో దాచి కట్టేస్తాడు.

**సోదరులు :** కొంత దూరం నడిచి "ఆ ఐగుప్తీయుడు ఆకలితో ఉన్న మన కుటుంబాలకు ధాన్యం తీసుకొని వెళ్ళే వీలు కల్పించాడు! దేవునికి స్తోత్రం.

**సేవకుడు :** బెన్యామీను వెనుక పరుగెత్తుకొని వచ్చి "నీవు మా యజమాని పాత్రను దొంగిలించావు. అది నీ సంచీలోనే ఉంది. దీని ఫలితంగా నీవు బానిసగా ఉండి మా యజమానిని సేవించాలి.

**సోదరులు :** విచారంగా వెనుదిరిగి వెళ్తారు "ఇప్పుడు మనం బానిసలం. మనం యోసేపుకు చేసిన దానికి దేవుడు మనలనిలా శిక్షిస్తున్నాడు.

**కథకుడు :** ఆదికాండం 44:14-34 నుండి కథలోని రెండవ భాగం చెప్పి "యూదా యోసేపుతో ఏమంటున్నాడో వినండి" అనాలి.

**యూదా :** "ప్రభూ! దయచేసి బెన్యామీను స్థానంలో నన్ను మీ బానిసగా చేసుకొండి. మా తమ్ముడు ఇంటికి తిరిగి వెళ్ళకపోతే మా తండ్రి దుఃఖంతో కృంగిపోతాడు!"

**కథకుడు :** ఆదికాండం 45:1-15 నుండి కథలోని మూడవ భాగం చెప్పి "యోసేపు ఏమంటున్నాడో వినండి!" అనాలి.

**యోసేపు :** నా సోదరులారా! నా హృదయం సంతోషంతో పొంగిపొర్లుతున్నది. మీరు నాకు చేసిన చెడు నుండి దేవుడు మంచిని రాబట్టాడు. మీ కుటుంబాలను మిమ్ములను సంరక్షించడానికి దేవుడు నన్ను ముందుగా ఇక్కడికి తీసుకొని వచ్చాడు. నేను మిమ్మల్ని క్షమిస్తున్నాను!"

**కథకుడు :** నాటికను ప్రదర్శించడంలో సహాయపడిన వారందరికి కృతజ్ఞతలు చెప్పాలి.

**ప్రశ్నలు :** ఒకవేళ పిల్లలు ఈ నాటికను పెద్దల కొరకు ప్రదర్శించినట్టయితే పాఠం మొదటి భాగంలో ఇవ్వబడిన ప్రశ్నలను కూడ వారు పెద్దవారినడగవచ్చు.

కుటుంబాలలో ఒకరినొకరు బాధపెట్టే పనులు ఏంచేస్తుంటామో చిన్న కాగితపు ముక్కలపై వ్రాయండి. వాటన్నింటిని ఒక గిన్నెలో లేదా డబ్బాలోవేసి వాటన్నింటిని క్షమించమని దేవున్ని వేడుకొండి. ఆ కాగితపు ముక్కలన్నింటిని నేలమీద గుమ్మరించి, వాటన్నింటిని దేవునికే అప్పచెప్తున్నామని చెప్పండి. మనలను బాధపెట్టిన వారిని మనకు కీడుచేయాలని ఉద్దేశించిన వారిని క్షమించడానికి మరియు ప్రేమించడానికి సహాయంచేయమని దేవున్ని కోరండి.

**పటం :** ఒక గోనె సంచి (బస్తా) పటం గీయండి. దానిని చూస్తూ పిల్లలను కూడా గీయమనండి. ఆరాధన సమయంలో వాటిని పెద్దలకు చూపిస్తూ అది దేనిని సూచిస్తుందో వివరించమని చెప్పండి. లేదా పిల్లలు వాటిని తమ తల్లిదండ్రులకు చూపించి వివరించవచ్చు. కుటుంబంలో ఒకరిపై ఒకరికున్న కోపాన్ని, ద్వేషాన్ని మనం ఏ విధంగా

త్యజిస్తామో ఒకరినొకరం ఏ విధంగా క్షమిస్తామో అది వివరిస్తుందని చెప్పండి. మన కోపాన్ని, ద్వేషాన్ని, ప్రేమరాహిత్యాన్ని సంచీలోవేసి దానిని దేవునికే అప్పగిస్తాం. ఆయన దానిని తీసుకొంటాడు మన పాపాలన్నింటిని తొలగిస్తాడు.



**చర్చించండి :** గతంలో మన కుటుంబస్థులు మన పట్ల చేసిన కీడును, మనపట్ల వ్యక్తపర్చిన ఈర్ష్యాసూయలను లేదా మనలను గాయపర్చిన మాటలను సంఘటనలను మనం ఎప్పుడు ఏ విధంగా క్షమించాలో వివరించే ఉదాహరణలను చర్చించండి.

**పిల్లలకుండే వ్యక్తిగత సమస్యలను గమనించి సహాయం చేయండి :**

- పిల్లలలో ఎవరికైనా సమస్యలుంటే వారితో వ్యక్తిగతంగా కొంత సమయం గడపండి.
- వారి సమస్యలకు మూలకారణమేమిటో గ్రహించగలుగునట్లు వారు చెప్పేది జాగ్రత్తగా వినండి. సహాయం కొరకు ప్రార్థించండి.
- సమస్య యొక్క మూలకారణాన్ని నివారించే మార్గాల కొరకు ప్రయత్నించండి. దాని వల్ల కలిగిన పరిణామాలను గూర్చి వారు ముందుగా చెప్తుంటారు. వాటిని శ్రద్ధగా విని అసలు కారణం గుర్తించి పరిష్కారం సూచించాలి.
- సమస్యలకు తగిన రీతిలో స్పందించండి. అవసరమైతే వారి తల్లిదండ్రులతో మాట్లాడండి.
- సమస్యకు మూలకారణమేమిటో గుర్తించి దానికి దేవుని వాక్యాన్ని అన్వయించండి. దానివల్ల కలిగిన పరిణామాలకు కాదు.
- పిల్లలు ప్రతిసారి ఒక విషయంలో మార్పులు చేసుకుంటూ తమ ప్రవర్తనను మార్చుకొనేలా సహాయం చేయండి.
- పిల్లలలో ఎవరిలోనైనా తప్పు భావాలున్నాయేమో గమనించండి. కొంత మందికి తమపట్ల మంచి అభిప్రాయం లేదా? అటువంటి వారికి తాము దేవుని పిల్లలమన్న నిశ్చయత కలిగించండి. దేవుడు వారిని క్షమిస్తాడనీ మరియు ప్రేమిస్తాడనీ వివరించండి.
- చెడు ప్రవర్తన కలిగిన కొంత మంది పిల్లలు అందరి దృష్టిని ఆకర్షించడానికి ఆ విధంగా ప్రవర్తిస్తారు. అటువంటి వారికి ఇతర పిల్లలకు లేదా వారి తల్లిదండ్రులకు సహాయంచేసే పనులు అప్పగించండి. వారు ఏదైనా పనిచేసినప్పుడు మెచ్చుకోండి.
- పెద్ద పిల్లలు చిన్న పిల్లలతో కలిసి సమయం గడిపేలా చూడండి. వారు చిన్న పిల్లలతో “అన్నల”లాగా లేదా “అక్కల”లాగా ప్రవరిస్తూ వారి ప్రవర్తనను తీర్చిదిద్దాలి. ప్రతి చిన్న బిడ్డకూ అలా ఒక పెద్దతోడు” ఉండాలి.

**కంఠత వాక్యం :** ఫిలిప్పీ 2:5–9 వచనాలను ఐదుగురు పిల్లలు ఒక్కొక్కరు ఒక వచనం చొప్పున కంఠతా చెప్పాలి.

కుటుంబ సభ్యులను క్షమించే విషయంలో పెద్ద పిల్లలు కవితలు, పాటలు, నాటికలు వ్రాయాలి.

ఎఫెసి 4:32 కంఠస్థం చేయండి.

**ప్రార్థన :** దేవా మమ్మల్ని గాయపర్చే మా కుటుంబ సభ్యులను క్షమించడం చాలా కష్టం. దయచేసి క్షమించడానికి మాకు సహాయం చేయి.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net